కేటీఆర్ కృషితోనే ఐటీ హబ్‌గా 'హైదరాబాద్'

కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పలువురు వక్తలు

అడ్డగుట్ట/ఉస్మానియా యూనివర్సిటీ/మారేడ్‌పల్లి/బొల్లారం, జూలై 24 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం అడ్డగుట్ట లోని కార్పొరేటర్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి బీఆర్ఎస్ పార్టీశ్రేణులతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, పెండెం మనోహర్, దాసరి శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, మహమ్మద్, వసంత, రాజు, అమర్, రామప్ప చారి, నర్సింగ్, దేవయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్టలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, పార్టీ నాయకులు

మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని వాహినినగర్‌లో మొక్క నాటి సెల్ఫీ దిగుతున్న మాజీ కార్పొరేషన్ వైర్మన్ గజ్జెల నాగేష్, బీఆర్ఎస్ నాయకులు

బౌద్ధనగర్ వార్డు కార్యాలయంలో..

రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను బౌద్ధనగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. బౌద్ధనగర్ వార్డు కార్యాలయంలో శానిటేషన్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కంది శైలజ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, రాజేశ్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ లోమాజీ కార్పొరేషన్ వైర్మన్ గజ్జెల నాగేష్ ఆధ్వర్యంలో

కంటోన్మెంట్‌లోని పలు ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ ఆరో వార్డు వాహినినగర్‌లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా గజ్జెల నాగేష్ మొక్కలు నాటారు. అదేవిధంగా మూడో వార్డు కార్ఖానాలోని మదర్ థెరిస్సా అనాథశ్రమయంలో వృద్ధులకు పౌష్టికాహారంతో పాటు పండ్లు, దుప్పట్లు, దుస్తువులు, ఈసీజీ యూనిట్‌లను పంపిణీ చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోర్ట్‌లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌శ్రీస్ నాయకులు రావుల సతీష్, అబ్బు, యాసిన్, యాదగిరి, శ్రీనివాస్, శివ యాదవ్, సాయి కిరణ్, సంతోష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండో వార్డులోని అర్జున్ నగర్‌లో..

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా రెండో వార్డు అర్జున్ నగర్,రసూల్‌పురా అంగన్‌వాడీ కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నారులతో కలిసి కేట్ కట్ చేసి స్వీట్లు తినిపిచారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు కిరణ్ కుమార్,అబ్దుల్ వాహబ్,నరసింహ, ప్రవీణ్, మహ్మద్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో..

బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో తిరుమలగిరి మండల పరిధిలో జరుగబోయే క్రీడాపోటీల్లో పాల్గొనే విద్యార్థులకు బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ప్రకాష్ భాటియా,కార్యదర్శి పవన్,పాఠశాల పీఈటీ జ్యోతి,సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా మొక్క నాటుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులకు తినిపిస్తున్న బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ

ఉస్మానియా యూనివర్సిటీలో..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినాన్ని ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్‌వై నాయకులు, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు బోయిళ్ల విద్యాసాగర్, బీఆర్ఎస్వీ నాయకులు శిగ వెంకటేశ్, పెద్దమ్మ రమేశ్, శశిపాల్, నవీన్, జీడీ అనిల్, రాజేశ్ నాయక్, షోయబ్, కురువ పల్లయ్య, మేకల రవి, కొంపల్లి నరేశ్, వల్లమల్ల సూర్యప్రకాశ్, వినయ్ పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాలలో ..

పికెట్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకురాలు జి. నివేదిత, పాల్గొన్న పార్టీ నాయకులు

బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో..

బోనాల పండుగకు ఏర్పాట్ల పరిశీలన

కట్టమైసమ్మ ఆలయం వద్ద జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,జూలై 24 :చిలకలగూడ కట్ట మైసమ్మ ,పోచమ్మ ఆలయంలో ఆదివారం జరిగే బోనాల పండుగ ఏర్పాట్లను కార్పొరేటర్ హేమ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయంతో బోనాల పండుగను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ కౌశిక్, ఆలయ ఈవో మహేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరాటే రాజు,సాయి యాదవ్,మురళి పాల్గొన్నారు.

డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య పరిష్కారం

బీదల బస్తీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు స్థానికుల ఫిర్యాదు మేరకు బీదల బస్తీ గ్రౌండ్ పక్కన నిరంతరం డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్యను అధికారులతో కలిసి పరిశీలించి వెంటనే చర్యలు తీసుకున్నారు.

మంత్రి పదవులకు రాజీనామా చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరించారని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తేళ్ల శ్రవణ్‌కుమార్ మండిపడ్డారు. దీనికి నైతిక బాధ్యత వహించి కేంద్రమంత్రి పదవులకు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలని బుధవారం ఓ ప్రకటనలో డిమా ండ్ చేశారు. కొన్ని రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో అతి ప్రేమ చూపించిన కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూసిందని దుయ్యబట్టారు.

బోనాలకు ఆహ్వానం

ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ చైర్మెన్ గుంటి కృష్ణ

అడ్డగుట్ట, జూలై 24 : చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో ఈ నెల 28న జరిగే బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ చైర్మెన్ గుంటి కృష్ణ బుధవారం ర్యాల అడవయ్య యాదవ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, సంఘ సేవకులు ర్యాల రాజేందర్ యాదవ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేందర్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

సికింద్రాబాద్,జూన్ 24: ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా కాలయాపనకు నిరసనగా బుధవారం రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ముషీరాబాద్ తహసీల్దార్ హేమంత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సతీష్‌రాజ్ మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.తమ ప్రభుత్వ పాలనలోకి వచ్చిన ఆరు నెలల లోపే కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారని అన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి మార్చాలి

బన్సీలాల్‌పేట్, జూలై 24 : ముదిరాజ్‌లను బీసీ గ్రూప్ డి నుంచి ఏ లోకి మార్చాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ నాయకులు బుధవారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాలలో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నగర అధ్యక్షుడు టి.సురేందర్ ముదిరాజ్ అన్నారు. కాగ్రెస్ పార్టీ అభయహస్తం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఎన్నికలకు ముందు కామారెడ్డిలో జరిగిన ఏఐసీసీ బీసీ డిక్లరేషన్‌లో సభలో ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజ్‌ల దీర్ఘకాల కోరిక అయిన బీసీ గ్రూపు మార్పునకు సహకరించాలని ఆయన అన్నారు. ముదిరాజ్ మహాసభ నగర నాయకులు పి.వెంకటేశ్, శంకర్, సాయి, శివ, రవీంద్ర పాల్గొన్నారు.



కలెక్టర్ అనుదీప్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ ప్రతినిధులు

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

-నోటీసులు జారీ చేసేందుకు వెళ్లిన టౌన్ ప్లానింగ్ అధికారులతో భవన నిర్మాణ ప్రభుత్వ అధికారి వాగ్వాదం

-నేను ప్రభుత్వ అధికారిని నాకే నోటీసులు జారీ చేస్తావా అంటూ హంగామా

కళాసీగూడలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

బేగంపేట్, జూలై 24: బేగంపేట్ సర్కిల్‌లో అనుమతులకు మించి అక్రమంగా భవన నిర్మాణాలు నిర్మిస్తే కూల్చివేస్తామని బేగంపేట్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిష్టఫర్ తెలిపారు. బేగంపేట్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీలో రెండు అంతస్తులకు అనుమతి తీసుకొని మరో మూడు అంతస్తులు ఎక్కువగా నిర్మించిన ఓ వ్యక్తి భవనాన్ని రెండు నెలల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. అనంతరం ఇదే భవనాన్ని సదరు వ్యక్తి తిరిగి నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిష్టఫర్ సిబ్బందితో కలిసి బుధవారం మరోమారు కూల్చి వేయడానికి నోటీసులు జారీ చేసి అక్కడికి వెళ్లగా సదరు యజమాని అధికారులతో వాగ్వాదానికి దిగారు. నేను ప్రభుత్వ అధికారిని (సీఎల్ పీఏ రెవెన్యూ విభాగం) లో పని చేసే ఓ అధికారి ప్రవీణ్ నా భవనాన్ని కూల్చివేసి నాకే నోటీసులు జారీ చేస్తారా అంటూ నానా హంగామా చేశారు. భవనాన్ని తిరిగి నిర్మిస్తే ఎట్టి పరిస్థితిలో కూల్చివేస్తామని ఏసీపీ క్రిష్టఫర్ హెచ్చరించారు.

రాంగోపాల్‌పేట్ కళాసీగూడలో... భారీ భవనం కూల్చివేత

రాంగోపాల్‌పేట్‌లో డివిజన్‌లోని కళాసీగూడ గ్రాండ్ మినర్వా వెనక భాగంగా దినేష్ అనే బిల్డర్ భవన నిర్మాణానికి తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా మరిన్ని అంతస్తులు, పర్మిషన్ లేకుండా నిర్మించిన సెల్లార్, దీంతో పాటు పక్కనే ఉన్న వారి స్థలాన్ని ఆక్రమించి నిర్మించినట్టు అధికారులకు ఫిర్యాదులు రావడంతో జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం 20 భవనాన్ని కూల్చి వేశారు. తిరిగి బుధవారం సాయంత్రం జీహెచ్ఎంసీ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ అధికారులు సదరు దినేష్ భవనం వద్దకు చేరుకొని మరోసారి భవనాన్ని కూల్చి వేశారు.

అక్రమంగా నిర్మిస్తున్న భవనాలను కూల్చివేస్తాం

బేగంపేట్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీ అక్రమంగా భవనాలు నిర్మిస్తే కచ్చితంగా కూల్చివేస్తాం..ఇప్పటికే రెండు భవనాలను కూల్చివేశాం. మరో రెండు భవనాలు కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి. వాటికి కూడా నోటీసులు జారీ చేసి కూల్చి వేస్తాం.- క్రిష్టఫర్, ఏసీపీ టౌన్ ప్లానింగ్ బేగంపేట్ సర్కిల్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రోడ్డుపై వెళుతున్న వాహనాదారులకు, పాదచారులకు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకే ట్రాఫిక్ నిబంధనలు రూపొందించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వాటిని పాటించాలని ట్రాఫిక్ ట్రైనర్స్ కే.వేణుగోపాల్, కే.అనిల్ కుమార్ అన్నారు. పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కాలేజీలో బుధవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన శిబిరం నిర్వహించి అవగాహన కల్పించారు. - బన్సీలాల్‌పేట్

'గాంధేయ భావనలను వ్యాప్తి చేయాలి'

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 24: గాంధేయ భావనలను వ్యాప్తి చేసి 'ఆధ్యాత్మిక రీచార్జ్' కావాలని ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) మాజీ ప్రొడక్షన్ హెడ్ డాక్టర్ అబ్దుల్ సమద్ ఇబ్రహీం సూచించారు. ఆధ్యాత్మిక ఏకత్వాన్ని ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో 'గాంధీయన్ స్పిరిట్ ఇన్ జర్నలిజం అండ్ కాంటెంపరరీ చాలెంజెస్' అనే అంశంపై బుధవారం ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుడు, గురునానక్, కబీర్ నుంచి మొదలుకొని గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, కిప్లింగ్‌ల వరకు అనేకమంది దిగ్గజ ఆలోచనాపరుల మాటలను ఉదహరించారు. శక్తి, శాంతి అనే గాంధేయ భావనలను అనుసరించాలని వర్ధమాన జర్నలిస్టులకు సూచించారు. శక్తి అంటే ప్రతీకారాన్ని ఆపే శక్తి అని, శాంతి అంటే ఎప్పటికీ కోపంతో లేదా ద్వేషంతో రాయకూడదనే సంకల్పమని వివరించారు.ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్‌కుమార్, డాక్టర్ స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫలహార బండ్ల ఊరేగింపును శాంతియుతంగా జరుపుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 24: ఫలహార బండ్ల ఊరేగింపును శాంతియుతంగా నిర్వహించాలని లాలాగూడ సీఐ కరుణాకర్ రెడ్డి సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో ఫలహార బండ్ల నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ, ఫలహార బండ్ల ఊరేగింపులలో డీజే, ఆర్కెస్ట్రాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అసాంఘిక చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

నోట్ పుస్తకాలు అందజేత

భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సికింద్రాబాద్ వైశ్యా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాచమల్ల వినీత్ గుప్త, కోశాధికారి బూరుగు సందీప్, మహదేవన్ రవి, రఘు పాల్గొన్నారు. హైస్కూల్ సాధన కమిటీ కన్వీనర్ ఈ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.- బన్సీలాల్‌పేట్

లాల్ బజార్‌లో ఘనంగా బోనాల జాతర

-నేడు రంగం, భవిష్యవాణి

శివసత్తుల సందడి,పోతరాజుల విన్యాసాలు,సాంస్కృతిక ప్రదర్శనలతో ఏడో వార్డు లాల్ బజార్ శ్రీ మహంకాళి దేవాలయంలో ఆషాఢమాస బోనాల ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఉదయం నుంచే భక్తులు లాల్ బజార్,శాస్త్రీనగర్,తిరుమలగిరి,చిన్నకమేళా,పెద్దకమేళా,గనరాక్ పలు బస్తీ,కాలనీ నుంచి మహిళలు డప్పు చప్పుళ్లతో పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాదాయ శాఖ,ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు...

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు,కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నివేదిత,బోర్డు మాజీ సభ్యులు,పోలీస్ అధికారులు నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్,అడిషనల్ సూపరింటెండెంట్ అశోక్,ఏసీపీ రమేష్,సీఐ నాగరాజు తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

-బొల్లారం,జూలై 24:

కంటోన్మెంట్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మారేడ్‌పల్లి, జూలై 24: కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు బాధ్యతగా నిధులు కేటాయిస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చునని బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ ఐదో వార్డు కాకాగూడ, బ్రోక్ బాండ్ కాలనీలో బస్తీ బాల కార్యక్రమాన్ని జే. రామకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో సీసీ రోడ్డు, మురుగు నీటి కాలువ నిర్మాణం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ మాట్లాడుతూ...కంటోన్మెంట్‌లో ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నాది అని అన్నారు. కాకాగూడ హనుమాన్ ఆలయం వద్ద సీసీ రోడ్డు, మురుగునీటి కాలువ సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు మాసెట్టి కృష్ణ, భిక్షపతి, శంకర్, బాలకృష్ణ, అనీష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐదో వార్డు కాకాగూడ బస్తీలో స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ

శుభాకాంక్షలు: గాంధీ దవాఖాన నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సీహెచ్.ఎన్.రాజకుమారిని బుధవారం తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం, గాంధీ యూనిట్ ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు డాక్టర్ భూపేందర్ రాథోడ్, కార్యదర్శి అబ్బయ్య, సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించి, స్వాగతం పలికారు. అనంతరం గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా భాధ్యతలను చేపట్టిన డాక్టర్ కే.ఇందిరను కూడా కలిసి సన్మానించారు. - బన్సీలాల్‌పేట్, జూలై 24

కంపోస్ట్ ఎరువు ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న రంజు మిన్హా

ఉస్మానియా యూనివర్సిటీ: కంపోస్టు ఎరువు ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని కాన్ఫిడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు రంజు మిన్హా అన్నారు. ఇంట్లో తయారు చేసిన కంపోస్టు డబ్బాల ద్వారా కంపోస్టు చేయడానికి వినూత్న విధానాన్ని ఆమె వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఫర్ వుమెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రంజు మిన్హా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఝాన్సీరాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీ ఎన్నిక

కమిటీ సభ్యులకు నియామకపత్రాలను అందజేస్తున్న అధ్యక్షుడు చిరంజీవి

బన్సీలాల్‌పేట్, జూలై 24 : కాంగ్రెస్ పార్టీ బన్సీలాల్‌పేట్ డివిజన్ పూర్తి కమిటీని బుధవారం డివిజన్ అధ్యక్షుడు ఐ.చిరంజీవి ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు పనిచేసే వారికి నూతన కమిటీలో అవకాశం కల్పించామని ఆయన తెలిపారు. డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శులుగా ఎంఎం. రాజు, మహేశ్, సాయి సందీప్, గజానంద్, ఉపాధ్యక్షులుగా నాగలక్ష్మి, మోహన్‌కృష్ణ, భాగ్యమ్మ, శిల్ప, భరత్‌రాజ్, శ్రీనాథ్, కార్యదర్శులుగా రాజు, భీమ్ రావు, శభానా బేగం, విజయ్ కుమార్, శివ కుమార్, సునీల్ కుమార్‌లను నియమించారు.

చేరికలు: సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కాచిగూడ బ్రాంచ్‌కు చెందిన పలువురు నాయకులు మజ్దూర్ యూనియన్‌లో చేరారు. బుధవారం సికింద్రాబాద్ లోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్. శంకర్‌రావు వారికి శాలువాలు కప్పి మజ్దూర్ యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ భాస్కర్‌రావు, కృష్ణ, వరప్రసాద్ పాల్గొన్నారు. -మారేడ్‌పల్లి

కులగణన చేపట్టాలి

అడ్డగుట్ట, జూలై 24 : బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు అన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్‌పై హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి హామీని మరిచిపోయారని, కావున వెంటనే ప్రభుత్వం స్పందించి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం వారు డిప్యూటీ తహసీల్దార్ శివకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ నాయకులు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీల రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు.